112028901

ప్రేమ యను పంట పండింప నలవి కాదు
ప్రేమ నమ్మునటు నదియంత వెలకాదు
అహము వదలిన నావిర్భవించు ప్రేమ
మరువ బోకుడు యిటువంటి మంచిమాట.

విద్యార్థులారా!

నేను అను అహంకారము, నాది అను మమకారమే సమస్త అనర్థములకు మూలకారణము. ప్రపంచమున ప్రతి దేశమునందు మంచి చెడ్డలు కలవారున్నారు. తెలివితేటలు కలవారు, మేధావంతులు, నిరక్షరాస్యులు కూడను వున్నారు. కూటిపేద కోటీశ్వరులు వుంటున్నారు. అయితే అందరి యందు కూడను సమత్వముగా మమత్వముగా వుండినది సచ్చిదానందము. సమస్త శాస్త్రములు కూడను భగవంతుని సత్ చిత్ ఆనందస్వరూపుడని వర్ణిస్తూ వచ్చాయి. ప్రతి పదార్థము నందు, ప్రతి విషయము నందు, ప్రతి వ్యక్తియందును, ప్రతి జీవి యందును దృశ్యకల్పితమైన జగత్తంతయు కూడను నిండినది వుండినది యీ సత్ చిత్ ఆనందమే. ప్రతి పదార్థమునందు సచ్చిదానందము వుండినప్పటికిని వస్తువులయందు జడమైన పదార్థముల యందు సత్ చిత్ గోచరమగుచున్నది గాని ఆనందము మనకు కనుపించటము లేదు. ఒక్క జీవులయందు మాత్రమే యీ ఆనందము వ్యక్తమవుతున్నది. ఈ ఆనందము కూడను తాత్కాలికమైన ఆనందమే. ఈ ఆనందము రెండు విధములై వున్నది జగత్తునందు. సాధన జన్య ఆనందము, స్వతసిద్ధ ఆనందము అని రెండు.

ఈ సాధన జన్య ఆనందము కేవలము విషయములలో కూడినది. ఇది అప్పటికప్పుడు పుట్టి క్షీణించునది. దాని యొక్క స్థిరత్వమనేది యేమాత్రము వుండదు. ఆకలిగొన్నప్పుడు అన్నము భుజించే సమయములో ఆనందము. తదుపరి యీ ఆనందము ఆకలి వేసినప్పుడు వుండదు. జగత్తునందుగల సమస్త విషయములందు కూడను అనుభవించు సమయమునందు మాత్రమే ఆనందముగాని తదుపరి యీ ఆనందము అంతర్ధానమై పోతున్నది. చేసేంతవరకు మాత్రమే యీ ఆనందము. అనుభవించేంత వరకు మాత్రమే యీ ఆనందము. తదుపరి యీ ఆనందము యేమాత్రము గోచరము కాదు. కనుకనే దీనిని సాధన జన్య ఆనందము అన్నారు. అనగా మానవుడు అప్పటికప్పుడు సంపాయించుకొని అనుభవించే ఆనందము. కాని అది నిజమైన ఆనందము కాదు.

మానవుడు ఆనంద పిపాసి. మానవుడే ఆనందమయుడు. అతని ఆకారమే ఆనందము. స్వభావమే ఆనందము. ఇది సహజ సిద్ధమైన ఆనందము. ఇట్టి ఆనందమును మానవుడు ఎందుకోసమై అనుభవించటం లేదు. తాను ఆనందమయు

112028902

దై కూడను తన తత్వాన్ని తాను గుర్తించక, తన దృష్టిని తన భావమును ప్రపంచముపైన ప్రసరింప చేయుటవలన చేతనే తన ఆనందమును తాను అనుభవించలేక పోతున్నాడు. తన ఆనందమంతయు ప్రకృతి యందు వున్నదని భావిస్తున్నాడు. కాదు కాదు యిదే పెద్ద పొరపాటు. సర్వత్రా వుండిన ఆనందము తనయందే వుంటున్నది. పాలలో పల ప్రతి బిందువులో వెన్న వుంటున్నది. కాని అది మనకు కనుపించదు. ఆ పాలను పెరుగుగా చేసి పెరుగును చిలికినప్పుడే సర్వత్రా సమత్వముగా వున్న యీ వెన్న యేకత్వముగా సాక్షాత్కరిస్తుంది. అట్లుకాకుండా చేయవలసిన మార్గములో మనము పనులు చేయకుండా, దానిని మార్చవలసిన మార్గములో మనము మార్చకుండా పాలను మాత్రము హస్తము నందుంచుకొని వెన్న ఎక్కడ అని పాలను మనము గాలిస్తే యీ సాక్షాత్కారము మనకు లభించదు. అదేవిధముగానే మానవుని మనసునందు సమస్త విధములైన ఆనందము కూడను సాక్షాత్కరింపబడినది. మనసును మథించి, మనసును శోధించి, మనసును పరిశోధించి తన తత్వము తాను గుర్తించినప్పుడే యీ దివ్యత్వమైన సచ్చిదానందము మనకు లభ్యమవుతుంది.

మానవుడు యీనాడు అన్నమయ ప్రాణామైన జీవతత్వాన్ని మాత్రమే సత్యమని భావించి జీవితము గడుపుతున్నాడు గాని మనోమయము వరకు కూడను తాను ప్రయాణము సల్పటంలేదు. అన్నమయ దేహము. దీనికి చలనశక్తి నందించేది ప్రాణమయము. మూడవది మనోమయము. నాల్గవది విజ్ఞానమయము. తదుపరే ఆనందమయము. మానవుడు కేవలము తన జీవిత యాత్రలో రెండు స్టేషనులు మాత్రమే దాటుతున్నాడు. మిగిలిన స్టేషనులకు తాను యేమాత్రము సంబంధము పెట్టుకోలేదు. ఈ అన్నమయమైన దేహమును, దీన్ని కాపాడే ప్రాణమయమైన తత్వాన్ని మనము విశ్వసిస్తున్నాము గాని దీనిని దాటి మనోమయ పరిశీలన విజ్ఞానమయములో ప్రవేశించి తదుపరి ఆనందమును అనుభవించటానికి కృషి చేయుటము లేదు. కనుక మనము చేసే మార్గమునందుగాని, తలచే విషయములందుగాని, సంపూర్ణమైన తత్వాన్ని గుర్తించి వర్తించటము లేదు. దుర్లభమ్ మానుషోదేహః. మనుష్య జన్మము దుర్లభమైనది. యిది కేవలము నిప్పు జ్వాలల నుండి నిప్పుకణములు బయలుదేరినట్లుగా యీ సత్ చిత్ ఆనందము నుండియే యీ జీవతత్వమనే కణములు బయలుదేరాయి. అగ్నియందు యేవిధమైన దహనశక్తి, ప్రకాశశక్తి కలదో యీ అణుశక్తి యందు కూడను ప్రకాశశక్తి, దహనశక్తి సమముగా వుంటున్నది. కనుకనే మమైవాంశో జీవలోకే జీవభూత స్సనాతనః అన్నది వేదము. అన్ని జీవములు నా అంశములే అని. ఇట్టి తన అంశమైనప్పటికి యీ సత్యమును గుర్తించకుండా వుండుటకు కారణమేమిటి? మానవుడు ప్రాకృతమైన జీవితాన్ని అభిలషిస్తున్నాడు. అనిత్యము, అశాశ్వతము, అసత్యమైన జగత్తును వరిస్తున్నాడు. అదే నిత్యము, సత్యమని భ్రమిస్తున్నాడు. తద్వారా నిత్యసత్యమైన ఆనందమునకు దూరమైపోతున్నాడు.

త్యాగము నందే నిజమైన ఆనందము లభ్యమవుతుందని కూడను

112028903.

ఉపనిషత్తులు బోధిస్తూ వచ్చాయి. ఈ త్యాగమంటే యేమిటి? కేవలము యిల్లువాకిలి వదులుటము అరణ్యము చేరటము యిది త్యాగమా? కాదు, కాదు. ఏవిధమైన తపస్సులు, యాగములు యజ్ఞములు చేసినంతమాత్రమున లభించేది కాదు. ఈ అమృతత్వమైన ఆనందము మనకు లభ్యము కావాలంటే కొన్ని విధములైన ప్రాకృత భావములను మనము అదుపులో పెట్టుకోవాలి. మానసిక సంబంధమైన భావములను విచ్చలవిడిగా వదలక దానిని మంచి చెడ్డలను discriminate చేయాలి. అనగా నిత్యానిత్య విషయ పరిశీలన చేసినప్పుడే దాని తత్త్వము మనకు అర్థమవుతుంది. కాని పిల్లలు discrimination చేస్తున్నారు. ఏవిధముగా చేస్తున్నారు. తనకు అనుగుణముగా వుండే దానిని discrimination చేస్తున్నారు. తనకు అనుకూలమైనది మంచిది అనుకుంటున్నారు. తన తత్త్వమును మార్చాలి. నేను నేను అనే తత్త్వము మరచి విషయాన్ని చక్కగా పరిశీలన చేసినప్పుడు సత్యము మనకు గోచరమవుతుంది. Discrimination అనగా నిత్యానిత్య విషయ పరిశీలనే గాని నాది పరాయిది అని పరిశీలించటము కాదు. కనుకనే నేను నాది అనే తత్త్వమును ప్రక్కకు పెట్టి యీ వస్తువు యొక్క తత్త్వము మంచి చెడ్డ యేమిటి అని విచారణ చెయ్యాలి. కనుకనే మానవత్వములో వున్న దివ్యత్వమైన సత్ చిత్ ఆనందము వ్యక్తము కాకుండా పోవటానికి కారణము మన దృష్టి దోషమే.

విద్యార్థులారా! జగత్తులో, సృష్టిలో యెట్టి దోషము లేదు. మానవుని యొక్క దృష్టిలో వుంటున్నది సమస్త దోషము. ఈ దృష్టిని కూడను తన యిచ్ఛ. ఆ యిచ్ఛ పురస్కరించుకొని ప్రసరింప చేస్తున్నాము. మనము యీ పవిత్రమైన వయస్సును వ్యర్థము చేసుకొనరాదు. చాలా మంది యువకులు, యువకులు అంటున్నాము. యువకులు అంటే ఎవరని మీరు భావిస్తున్నారు. ఏ పదిహేను సంవత్సరములనుండి యే ముప్పది సంవత్సరముల వరకు వున్నవారిని మీరు యువకులని భావిస్తున్నారా? కాదు. ఆరోగ్యవంతుడే యువకుడు. భీష్మాచార్యునకు 116 సంవత్సరములు. మహా యువకుడే. ఎట్టి వ్యాధులు లేకుండా తను పుష్టిగా సంతుష్టిగా వుండిన వాడు కనుకనే 116 సంవత్సరములు వుండినప్పటికి యుద్ధము చేయగలిగాడు. దీనికి కారణము ఏమిటి? నడత యే మూలకారణము. మానవత్వములో వుండిన నడతను సక్రమమైన మార్గములో ప్రవేశపెట్టినప్పుడు తాను జీవితమంతయు ఆరోగ్యముగా ఆనందముగా వుండగలడు. ఈ ఆరోగ్య ఆనందము వుండినంతవరకు తాను యువకుడే. అదే యువకులకు ప్రధానమైన ఆస్తి. అదే health is wealth. ఈ ఆరోగ్యమును కాపాడుకొనే నిమిత్తమై ఆలోచనలు సాధ్యమైనంత వరకు అదుపులో పెట్టుకోవాలి. నిజముగా మనము శ్రీమంతులమని అనుకుంటున్నాము. ఎవరు శ్రీమంతులని దండిగా ఫ్యాక్ట్రీసు పెట్టి అనేక రకములైన యిండస్ట్రీసు పెట్టి కోట్లకొలది డబ్బును అప్పు తీసుకొని ఏదో గొప్పగా పెద్దపెద్ద కార్లలోపల సంచారము చేస్తున్నామంటే యితను కాదు శ్రీమంతుడు. మీకంతా తెలుసు టాటా, బిర్లా, కిర్లోస్కర్ యిలాంటి

వారంతా గొప్పకోటీశ్వరులని మీరు భావిస్తున్నారు. కాదు. నాదృష్టిలోపల శ్రీమంతుడు ఎవరం
టే ఋణములు లేనివాడే శ్రీమంతుడు. ఈ బిర్లా, యీ కిర్లోస్కర్, యీ టాటా వీరంతా ఏ బ్యాంకు
లో చూచినా అప్పులే. వీరు యెట్లా శ్రీమంతులౌతారు. కనుక ఋణస్తుడు యెప్పుడు శ్రీమం
తుడు కాదు. అనారోగ్యవంతుడు యెప్పుడూ యువకుడు కాదు. కనుక మనము సంపాయిం
చవలసిన శ్రీమంతత్వము యేమిటి. ఇతరులతో యేవిధమైన సంబంధము లేకుండా మ
నకున్న దానితో మనము తృప్తి పడాలి. Who is the richest man in the world
He who has much satisfaction is the richest man. కనుక సరైన రీతి
లోపల మనము పోవాలనుకుంటే ప్రతి విషయము చక్కగా విచారణ చెయ్యాలి. మన
ము సంపాయించుకుంటున్నాము. ఎంతో చదువుకుంటాము. ఉద్యోగములు చేస్తాము.
కాని యీ సంపాదన కూడను సక్రమమైన దానిగా మనము సంపాదన చెయ్యాలి. ఈనాటి యు
వకుల యందు క్షణక్షణము కూడను చీమల పుట్టల వలె కోరికలు పుట్టలు పుట్టలుగా
పుడుతున్నాయి. చీమలు తిని తృప్తి పడుతున్నాయి. దాచుకొనే స్వార్థముగాని, దోచు
కునే దుర్మార్గముగాని వాటికి లేదు. ఈ దాచుకొని, దోచుకునే తత్వము కేవలము ఒక్క
మానవుని యందు మాత్రమే వుంటున్నది. కనుక నిత్యానందమును తాను అనుభవించ
లేక పోతున్నాడు. కేవలము తాత్కాలికమైన ఆనందమును కూడను అనుభవించలేక పో
తున్నాడు.

విద్యార్థులారా! మీరు ప్రధానముగా గుర్తించవలసినది మనకోరికలను
సాధ్యమైనంత వరకును అదుపులో పెట్టుకోవాలి. మన జీవితమనేది దీర్ఘప్రయాణము.
Less luggage more comfort make travel a pleasure అని మనయొక్క
దీర్ఘప్రయాణములో కోరికలనేవి చాలా బరువైన లగేజి. ఈ desires వుండవలసినదే.
ప్రతి ఒక్కడు నేను వున్నత వుద్యోగము అందుకోవాలని ఆశిస్తాడు. గొప్ప గౌరవమును సంపా
దించాలని ఆశిస్తాడు. గొప్ప భవనాన్ని కట్టించాలని ఆశిస్తాడు. ఈ ఆశలు తప్పు కాదు. ఈ ఆ
శలు వుండవలసినదే. కాని యీ ఆశలు దురాశలుగా కాని, మితిమీరిన ఆశలుగా రూపొంద
రాదు. మానవుడు ఒక కీర్తిని సంపాదించవలెనంటె జీవితములో అనేక కష్టములు, నష్ట
ములు, నిష్ఠూరములు, అరిష్టములు వెంటాడుతూ వుంటాయి. వీటన్నింటిని నెట్టుకొని, తట్టు
కొని ముందుకు సాగిపోయినవాడే నిజమైన మానవుడు. క్షణమునకు కృంగి లొంగివుండే
మానవత్వమును మనము యేమాత్రము అనుభవించరాదు. ఇట్టి ధైర్యమును ప్రసాదించేది
ఒక్క దైవత్వము మాత్రమే. కారణమేమనగా దైవము సత్ చిత్ ఆనంద స్వరూపుడై వెంట
నే జంటనే యింటనే వుంటున్నాడు. Be fearless. God is with you. కనుక ఆ ధైర్యము
లోపల జీవిత యాత్ర సాగించాలి.

విద్యార్థులారా! విద్యనభ్యసించి విశాలమైన జగత్తులో మీరు ప్రవేశించ
క పూర్వము మనము కాని తెలుసుకోవలసిన విషయములంతా వున్నాయి. మొట్టమొదట

112028905

మనము మనస్సు నిగ్రహించుకోవాలి. అప్పుడే యీ యింద్రియములంతా వశమవుతాయి.
నీవు Master అవుతావు. Master the mind be a master mind. ఆ రకమైన దా
నిని మనము సంపాదించాలి. నీవు master గాని servant కాదు. నీ మనస్సు నీవు ఆ
ధీనములో వుంచుకున్నప్పుడు నీకంటె గొప్ప master యింకొకడు లేడు. నీ మట్టుకై
నీ servants అయిన సేవకులను నీవు లొంగిపోవటం చేత యెన్నో విధములైన కష్ట
ములకు గురికావలసి వస్తుంది. సాధ్యమైనంత వరకు అందరియందు దైవత్వము వుందన్న
సత్యాన్ని గుర్తించి ఎవ్వరిని బాధించకుండా చూచుకోండి. కనుక ప్రతి మానవుని యందు
సత్ చిత్ ఆనందము వున్నది. ఆ ఆనందమే నాయందు కూడా వుంటున్నదనే పవిత్ర భావ
ము మీరు అభివృద్ధి చేసుకోవాలి. Love ever hurt never. ఇదే మానవుని యందు
వున్న సక్రమమైన రాజ మార్గము. ప్రతి చిన్న విషయమందు యితరులను నొప్పించటము
యితరులను బాధించటము యిది సరైన మానవత్వానికి సరైన అర్థము కాదు. తన తత్వాన్ని
తాను గుర్తించుకోలేక చుట్టూ వున్న వాతావరణమును మాలిన్యము చేయకూడదు. మాన
వుడు పుట్టినప్పుడు నిర్గుణుడుగా పుడుతున్నాడు. పెరుగుతూ పెరుగుతూ కేవలము
కాలమార్పు చేత, ఆహార మార్పు చేత, సహవాస మార్పు చేత మానవత్వములో అనేక రకము
లైన ప్రభావములు అభివృద్ధి అవుతూ వస్తున్నాయి. చదువులో ప్రవేశించేటప్పటికి ఆపా
దమస్తకము తనకంటె ముందుగానే తన చదువుకంటె ముందుగానే యీ అహంకార మ
మకారములు ప్రవేశిస్తాయి. ఒక్కొక్కరు యేదో five year plan అని ఐదేండ్ల వరకు
తగిన ఆహారాన్ని పోగుచేసుకుంటే యింకా కొంతమంది పది సంవత్సరముల వరకు ఆహారాన్ని
పోగుచేసుకుంటే. యీ నాటి విద్యార్థులు చూస్తామా అంటే అది కాదు ఎన్ని కరవులు వచ్చినా
తరగని ఆస్తిని పొందాలని చూస్తూ వుంటారు. ఈ విధమైన మితి మీరిన ఆశకు గురికావట
ము చేత మతి చెడుపుకుంటున్నారు. మొట్టమొదట విద్యార్థి గుర్తించవలసినది తన
capacity తన యోగ్యతను, తన యొక్క జీవితాన్ని, తన యొక్క నిజయతని తాను గు
ర్తించాలి. తను తన తత్వాన్ని గుర్తించకుండా కేవలము చంద్రమండలము పోయినప్పటికి
అక్కడ శాంతి మనకు లభించదు. తనలో దుర్భావములు, దుర్గుణములు వుంచుకొని
ఎంత పవిత్రమైన వాతావరణములో జీవించినప్పటికి యిటా శాంతిని పొందలేడు.

హస్తమున అణుబాంబు వుంచుక
అరచుచుందురు శాంతి శాంతి యని
చంద్రు చేరగలిగి కూడను
చెందజాలరు శాంతిసుఖములు

అన్నారు.

విద్యార్థులారా! మీ భావములు పవిత్రమైనవిగా మార్చుకోవాలి. నేను సచ్చి
దానంద స్వరూపుడను అని దృఢముగా మీరు నమ్మాలి. మన చుట్టూ వుండిన గాలియే మనకు

కంటికి కనుపించదు. పోనీ ఆగాలిని పట్టుకుందామంటే చేతికి చిక్కదు. కంటికి కనుపించదు., చేతికి చిక్కదు. అంత మాత్రము చేత గాలి లేదని నీవు వాదించగలవా. ఆగాలి లేకపోతే నీవు యెట్లా వున్నావు. కనుక దైవము లేడనే వాడు తనకు తాను లేదనుకునేవాడే. కనుక దివ్యత్వమనేది సర్వత్ర నిండి వుంటున్నది. దానిని గుర్తించుకోలేని శక్తిసామర్థ్యములు సంపాయించుకో లేకపోవటంచేత యీ అనర్థములలో మునిగి యదార్థమును మరచి పోతున్నాము.

ప్రేమ స్వరూపులారా! దివ్యమైన తత్వము సర్వపదార్థములందు వుంటున్నది. దానినే మనము యీనాడు గుర్తించాలి. unity in diversity. అన్నింటి యందు వుండిన యేకత్వము యేమిటని మనము విచారించాలి. ఆ ఏకత్వమే సత్ చిత్ ఆనందము. సత్ అనగా వున్నది. చిత్ దానికి సంబంధించిన ఉదయగుణములను అన్నింటిని గుర్తింపచేసేది. ఈ వున్నది అనేది లేకపోతే దానిని గుర్తించటము ఎక్కడౌతుంది. గుర్తించటమనేది లేకపోతే అనుభవించటము యేవిధముగా సాధ్యమవుతుంది. కనుక వున్నదానిని గుర్తించి, అనుభవించినప్పుడే ఆనందము మనకు లభ్యమవుతుంది. ప్రపంచమంతయు వున్నది. వున్నదని యెట్లా చెప్పగలుగుతున్నావు. చెవులకు వినిపిస్తుంది. మనసుకు అనిపిస్తుంది. హృదయాన్ని మురిపిస్తుంది. ఇవన్నియూ కూడను జగత్తునందు వున్నవి. ఈ జగత్తునందు వున్నవి లేవని యేరీతిగా భావించటము. అది వున్నది. ఆవున్నది అనేది యెవిధముగా ప్రభావితము అవుతున్నది. ఆకలి. ఈ ఆకలిని అన్నము తీరుస్తున్నది. అన్నమనేది వున్నది. అన్నము వుండటము చేతనే ఆకలి ప్రారంభమైంది. అన్నమే జగత్తులో లేకపోతే ఆకలే వుండదు. ఆకలి వుండటం చేతనే అన్నము వచ్చింది. కనుక మనము యీనాడు గుర్తించవలసినది యేమిటి? ఆకలి ముందా అన్నము ముందా? ఆకలి అని మనము భావిస్తున్నాము. కాదు. కాదు. అదే పొరపాటు. ఆహారమును సృష్టించిన తదుపరే ఆకలిని సృష్టించాడు. ఈ రెండు వుండటం చేతనే మానవత్వమనే దేహము సంరక్షించుకోగలుగుతున్నాడు. ఆకలి దేహనిమిత్తమై యేర్పడినదే గాని జీవిత నిమిత్తము కాదు. కనుక నీవు జీవితము కోసము బ్రతుకు గానీ అన్నము కోసము బ్రతకవద్దు. అన్నము కోసము బ్రతికేవాడు పాపి. ఆత్మకోసం బ్రతికేవాడు యోగి అన్నారు. అన్ని వుంటున్నాయి లోకములో జీవరాశులు కాని అవన్నీ యేరీతిగా బ్రతుకుతున్నాయి. what is the essence of Education అని మనము యోచన చేసుకున్నప్పుడు Education should be for life not for living. దానికోసమే education అనుకుంటే ఎన్ని జీవ జంతువులు జగత్తులో జీవించటము లేదు. పశుపక్షి మృగాదులు, క్రిమికీటకాదులు జీవిస్తూనే వున్నాయి. అవి ఏకాలేజీకి పోయినాయి. అవి ఏందులో డిగ్రీలు తీసుకున్నాయి. ఏమి చదివాయి. ఇవి జీవించటము లేదా. జీవించటానికి యిన్ని డిగ్రీలు యెందుకు పొందాలి. కనుక జీవించటానికి చదువుకావాలి గాని బ్రతుకు కోసము కాదు. నిజమైన ఆత్మతత్వము మనకు ఆవిర్భవించాలంటే దివ్యత్వములోనే మనకు లభిస్తుంది.

కంసుని కాలేజి యందు శ్రీకృష్ణుడు చదివెనా?
హిరణ్యకశిపు కాలేజియందు ప్రహ్లాదుడు చదివెనా?
కాదు. కాదు. తనలో ఆవిర్భవించిన ఆత్మ తత్వమే.

ఒకానొక సమయము లోపల భారతీయులకు ప్రధానమైన గ్రంథము ఆదర్శవంతమైన గ్రంథము నిత్యము మేల్కొల్పెడి గ్రంథము, ప్రతి కుటుంబమునకు ఆదర్శము నందించే గ్రంథము రామాయణము. ఈ రామాయణము నందు ఒకానొక సమయము లోపల రాములు తన సహజమైన తత్వాన్ని, కర్తవ్యాన్ని గుర్తింపజేసే నిమిత్తమై వశిష్టుల వారికి జవాబు చెప్పాడు. తాను చిత్రకూట పర్వతముపైన వుండినప్పుడు భరత శత్రుఘ్నులు సమస్త పరివారము తో రాములను సందర్శించుటకు వెళ్లారు. అతని తో సంభాషణ అంతా జరిగిన తరువాత రాములు జ్యేష్ట పుత్రుడు, పవిత్రుడు, అర్హుడు కనుక యీ రాజ్యము నేలటానికి రాములకు తప్పనాకు అర్హత లేదన్నాడు భరతుడు. శ్రేష్టుడు, జ్యేష్టుడు అయిన రాములను వదలి నాకు యే విధముగా కడతారు అన్నింటి యందును నేను రాముల కంటె అధముడను అన్నాడు భరతుడు. కాని రామునిపైన ప్రేమ చేత భరతుడు యీ విధముగా అతనిని ప్రార్థిస్తూ వచ్చాడు, రాములు చెప్పాడు. నాయనా మాట మనకు ప్రధానము. మాట మనకు ప్రాణము. ఇక్ష్వాకుల వంశములో ఆడిన మాట తప్పిన వాడు యింతవరకు కంటికి కనుపించలేదు. ఇటు ఇక్ష్వాకుల వంశమునందు జ్యేష్టుడై శ్రేష్టుడై జన్మించి యీ విధమైన మాటను తప్పిన అపకీర్తికి నేను గురికాను. నా ప్రాణము నైనను నేను ఆనందముగా అర్పింతును. కాని మాటను మాత్రము నేను తప్పను. అప్పుడు జాబాలి మహర్షి అక్కడ వుండేవాడు. ఏదో ఒక విధముగా రాములను అయోధ్యకు పంపించి రామరాజ్యము స్థాపింప జేయాలనే వుద్దేశ్యముతో యీ జాబాలి మహర్షి అయినప్పటికి నాస్తిక వాదము చేస్తూ వస్తున్నాడు. రామచంద్రా! నీవు పరమ మూర్ఖుడుగా వుంటున్నావు. వృద్ధుడైన దశరధ మహారాజు స్త్రీ వ్యామోహము చేత కైకకు వరమిస్తే ఆ వరమును నీవు ఆచరించటానికి ప్రయత్నము చేస్తే యిందులో యేమైనా అర్థము వుందా! దశరధుడు మంచి వాడని యే రీతిగా నీవు చెప్పగలవు. కొడుకుని అమ్మికొని భార్యను కొన్నాడు. అనగా కుమారుని అడవికి పంపించాడు భార్యను కొన్నాడు. ఇది సరియైనది కాదు. అంతేకాదు. ఇప్పుడు దశరధుడు లేరు. మరణించిన వాని మాట కోసమని నీవు యెందుకు యింత పట్టు పడుతున్నావు. అప్పుడు రాములు చెప్పాడు దేహము వుండవచ్చు పోవచ్చు కాలవచ్చు కూలవచ్చు కాని మాట మాత్రము కూలదు. పాంచభౌతికమైన దేహము యెప్పుడైనా రాలిపోవచ్చు. సత్యమునకు రూపము లేదు. సర్వత్రా నిండినది. త్రికాలభాగ్యమైనది. భూత భవిష్యద్వర్తమానము లందు కూడను సుక్షేమంగా వుండేది. అట్టి సత్యాన్ని యీనాడు ప్రాణము తీయటానికి నేను ఒప్పుకొనన్నాడు. తిరిగి జాబాలి చెప్పాడు. చేతిలోనున్న పిట్టను వదలి పొదలో నున్న పిట్టను గురించి ప్రాకులాడేవాడు మూర్ఖుడా వివేకుడా అన్నాడు. నీవు కేవలము మరణించినవాని సత్యము కోసము ప్రాకులాడుతున్నావు. జీవించినవారి సత్యము

ను నీవు పోషించమని చెప్పాడు.

తక్షణమే రాములతో వాదించుటము కష్టమని భావించి ప్రక్కనున్న వశిష్ఠులవారు తిరిగి ప్రారంభించారు. వారిద్దరి వుద్దేశ్యమే మంటే ఎట్లైనా శ్రీరామచంద్రుని అయోధ్యకు తీసుకు పోయి యీ రాజ్యమును తన తలపై పెట్టాలని వుద్దేశ్యము. రామచంద్రా మానవులకు పురుషులైనవారికి ముగ్గురు గురువులు. మొదటి గురువు తల్లి. రెండవ గురువు తండ్రి. మూడవ వాడు ఆచార్యుడు. కనుక నీ తల్లి చెప్పిన మాటనే నీవు లక్ష్యము నందుంచుకొని కారడవులకు వెళ్ళావుగాని నేను ఆచార్యుడను. గురువు చాలా ప్రధానమైనవాడు. ఆచార్యుడనగా యేమిటి కేవలము పాఠాలు చెప్పే టీచరు కాదు. ఆచరించేవాడు ఆచార్యుడు అన్నారు. తాను ప్రేమించి పరులను ప్రేమించమని చెప్పేవాడు నిజమైన ఆచార్యుడు. దానికి శ్రీరామచంద్రుడు చక్కని జవాబు చెప్పాడు. మీరు ఆచార్యులు నిజమేగాని నాకే కాదు మా తండ్రికి మా తాత ముత్తాతలకు కూడను మీరు ఆచార్యులే. ఐతే మీకు తగిన గౌరవాన్ని నేను అందిస్తాను. నవ మాసములు మోసి కని పెంచి నా మల మూత్రాదులు శుభ్రపరచి నన్ను అనేక విధములుగా పోషించి రోగాదుల యందు రాత్రింపగలు కాపాడి నన్ను యింతపైకి తీసుకు వచ్చిన తల్లి నాకు ముఖ్యము. తదుపరి నాకు ఆహార విహారముల చేతను, కూడు బట్టల చేతను నన్ను పోషించి విద్యాభ్యాసము చేయించిన తండ్రి నాకు సర్వప్రధానము. వీరు యిరువురు నన్ను యీ స్థాయికి తెప్పించిన తరువాత ఆచార్యుడు వచ్చి కేవలము పాఠములు చెప్పుతూ వచ్చాడు. తల్లి దేహమును యివ్వకపోతే తండ్రి యీ దేహమును పోషించకపోతే ఆచార్యుడు ఎక్కడ? కనుక యీ రెండింటిని సరైన రీతిలో పెట్టుకున్నప్పుడే ఆచార్యుడు దానిని దీపముగా అందిస్తున్నాడు. కనుక నాకు ఆచార్యుడు గౌరవనీయుడే. నా తల్లి తండ్రుల కంటె గొప్పవాడు కాదన్నాడు. తిరిగి జాబాలి ప్రవేశించి మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ అని మంత్రమును ప్రారంభించాడు. మాతృదేవో భవ అక్కడ ఒక దేవత వచ్చింది. పితృదేవో భవ అక్కడ ఒక దేవ వచ్చింది. ఆచార్యదేవో భవ అక్కడ దేవ వచ్చింది. కాబట్టి మూడింటి యందు వుండిన దేవుడు నాకు ప్రధానమన్నాడు. అదే unity in diversity. అప్పుడు దైవం మానుష రూపేణా నేను ఆకారము ధరించిన దైవత్వాన్ని అన్నాడు. అప్పుడు చెప్పాడు అక్కడ వశిష్ఠులవారు రామో విగ్రహవాన్ ధర్మః అన్నాడు. నీవు నిజముగా ధర్మమునే యీ ఆకారము ధరించి నీవు రామచంద్రా యింక నీదగ్గర మేము మాట్లాడలేము. జాబాలి చెప్పాడు. పుంసాం మోహన రూపాయ. నిన్ను పురుషులు మోహించే రూపం నీది యిది సాక్షాత్ ధర్మస్వరూపమే. అందుకోసమే ధారయతీతి ధర్మః అన్నాడు. అందరిని ధరించునది ధర్మము అన్నాడు.

కనుక యిలాంటి దివ్యత్వమును మనము రామాయణము నందు భారతము నందు యెన్నో మనకు కనుపిస్తున్నాయి. మనము యీ unity in diversity అన్నింటి యందు వుండిన యేకత్వాన్ని గుర్తించటానికి మనం ప్రయత్నం చేయాలి. అప్పుడే మనకు శాంతి లభిస్తుంది. కనుక మనలో వుండిన దుర్గుణములు దూరము చేసుకోవాలంటే

అంతవరకు మనకు శాంతి లభించదు.

దుర్బుద్ధులు గల తల వున్నా దూరులు చెప్పు నోరున్నా
పొంచి చూచు కనులున్నా పంచల విను చెవులున్నా
వంచన గుణ చిత్తమున్నా వంచించే మనసున్నా
ఈ వికృతులు చూడగ న్యాయంబిల నిలువదన్నా.

మనము ఎప్పుడు చూచినా దృష్టి చూద్దామంటే పరుల దోషాన్నే చూస్తున్నాయి. ఎప్పుడు చూచినా చెవులు పరనిందలనే వింటున్నాయి. మన బుద్ధులు చూద్దామంటే దుర్బుద్ధులతో నిండి వుంటున్నాయి. ఇంక మన చేతులు చూస్తామంటే దుష్కర్మల లోపల లీనమై పోయాయి. ఇంక ఏకత్వము మనకు యెట్లు లభిస్తుంది. మొట్టమొదట మన దృష్టిని అదుపులో పెట్టుకోవాలి. మనము ధర్మము కోసము ప్రాకులాడాలి. ఏదో రెండు సంవత్సరముల డిగ్రీ కోసమని రాత్రింబవలు శ్రమపడి చదువుతున్నాము. ఎన్నో కష్టములు మనము సహించుకుంటున్నాము. దైవానుగ్రహము పొందటానికి మనము యేమి శ్రమ చేస్తున్నాము. అయ్యో భగవంతుడు నాతో మాట్లాడ లేదే నా వైపు చూడ లేదే అని questions మాత్రం వేసుకుంటున్నాము. దేని కోసము బాధపడుతున్నాము, దేని కోసము చదువుతున్నామంటే తన తత్వాన్ని తాను గుర్తించటానికి. మన చదువంతా యింద్రియ నిగ్రహము కోసము చెయ్యాలి. what is the purpose of life అని మనము question వేసుకుంటే ఎంతో మనకు తెలుస్తుంది. concentration of mind not collection of facts. ఈనాడు మన చదువులంతా కూడను collection చేసుకుంటున్నాము. అమెరికా వారు యేమి చేస్తున్నారు, రష్యా వారు యేమి చేస్తున్నారు, జపాన్ వారు యేమి చేస్తున్నారు యిదంతా collect చేసుకొంటున్నాము. పొట్టకూటి కోసము. అయితే యిది కూడా మనకు అవసరమే. దానితో పాటు జీవినికూడను మనము కొంతవరకు అభివృద్ధి గావించుకోవాలి.

పుట్టినప్పుడు ఏడ్చినావు చావంటే ఏడ్చుతావు
మధ్యమధ్య ఎందుకెందుకో ఏడ్చినావు
ధర్మగ్లాని కలుగుచుండ ఉద్ధరింప ఏడ్చినారా
ఎందుకోసం ఏడ్చినారు ఏట్టుకోసం ఏడ్చినారు.

ఈనాడు ఎందుకు ఏడుస్తున్నామో మనకు అర్థము కావటం లేదు. ఏడుస్తున్నాం. ఎంత foolishness. ఫలానిది అని గుర్తించుకొని యేడ్వాలి.

శీల చక్రాలు లేని రథము నారువులు లేని పంట
దేవుడు లేని గుడి కరెంటు లేని వైరు

వ్యర్థము అన్నారు. ఈనాడు దైవానుగ్రహము లేని మన చదువు కూడా అంతే. చదివే చదువులతో పాటు పవిత్రమైన గుణములను మనము పెంచుకొని కనిపెంచి పెద్ద చేసిన తల్లి తం

డ్రులకు తగినంత కృతజ్ఞత నిచ్చి, చదివిన Institute కు సరైన పేరు తెప్పించి ఎక్కడికి వెళ్లినా మన నడతను మన హస్తములో పెట్టుకోవాలి. మన నడతనే సరిలేకపోతే మన జీవితమే పాడై పోతుంది. మన శీలమే, మన Character మనకు తగిన విలువ నందించాలి. ఈ నాడు లోకము లోపల అమితప్రఖ్యాతి గాంచిన పెద్దలుగాని, పేరుప్రతిష్ఠల నొందిన మహనీయులుగాని వారి నడతను పట్టే వారికి ఆకీర్తి వచ్చింది. మనది మానవజాతి అని మనము విశ్వసించాలి. ఆ మానవ జాతికి తగిన గౌరవమును మనము అందించాలి.

జాతి గౌరవంబు నీతిపై నిలుచును
నీతి లేక యున్న జాతి చెడును
నీతికలుగు జాతి నిజమైన జాతిరా
వినుడు భారతీయ వీరసుతుడా.

నీవు భారతీయుడవు. భ అనగా భగవత్ప్రకాశము. రతి దానిని ఆశించినవాడు. వాడే భారతీయుడు. ఆ divinity ని మనము ఆశించాలి. దానియందు అన్నిరకములైన విద్యలు మనము అభ్యసించాలి. నారదుడు 64 విద్యలు చదివాడు. మీరేమో ఫిజిక్సు కెమిస్ట్రీ బోటనీ జూలాజీ అని నేర్చుకుంటున్నారు. అతను 64 విద్యలు నేర్చుకున్నాడు. అరువదినాలుగు విద్యలు నేర్చిన నారదునికే మనశ్శాంతి లేకపోయింది.

విద్యార్థులారా! ముఖ్యముగా మీరు గుర్తించవలసిన విషయము ఒకటి. నాలుగు వేదములు, ఇంక ఉపశాస్త్రములు యెన్నో నేర్పించాడు రామలక్ష్మణ భరత శత్రుఘ్నులకు దశరథుడు. వీరందరికంటెను యెక్కువ విద్యలు నేర్చిన వాడు రావణుడు. రావణునికి తెలిసిన విద్యలు జగత్తులో ఎవరికి తెలియవు. గజకర్ణ విద్య, గోకర్ణ విద్య, షష్టివిద్య అన్నీ నేర్చినవాడు రావణుడు. రామాయణములో ఒక చోట వర్ణించాడు వాల్మీకి. రావణుడు పరమ మూర్ఖుడు. ఇన్ని విద్యలు నేర్చినవానిని పరమమూర్ఖుడని ఎందుకని పేరుపెట్టాడు. లవకుశ లడిగారు వాల్మీకిని. గురూజీ రామచంద్రుడు యెన్నో విద్యలు నేర్చినవాడు. గొప్ప మహనీయుడు, మహాజ్ఞాని అని చెబుతున్నారు. అతని కంటె ఎక్కువ విద్యలు నేర్చిన రావణుని మూర్ఖుడంటున్నారు. దీనిలో ఉన్న అంతరార్థము ఏమిటి అన్నారు. వాల్మీకి అన్నాడు రావణుడు విద్యావంతుడు. రాముడు జ్ఞాని. అనగా యిక్కడ మనము విచారించవలసినది విద్యకు జ్ఞానమునకు యున్న వ్యత్యాసము. గ్రంథ పరిచయము చేత విద్యనభ్యసించినవాడు రావణుడు. ఆచరణచేత యింద్రియములను నిగ్రహించి సర్వసుఖములు త్యజించి కళ్యాణ నిమిత్తమై తనయొక్క తత్వాన్ని ఆచరణలో పెట్టాడు. అతను జ్ఞాని అన్నాడు. స్వార్థము స్వప్రయోజనమునకు వుపయోగపెట్టే విద్యలు విద్యలు కావు. లోక కళ్యాణమునకు, మానవ కళ్యాణమునకు యీ విద్యలు మనము వినియోగపెట్టాలి. లోకహితమును కోరి మనము విద్యనభ్యసించాలి. స్వహితాన్ని ఆశించినవాడు రావణుడు. లోకహితాన్ని ఆశించినవాడు రాముడు. కనుక మన జాతిని సంరక్షించటానికి జాతిని ఆదర్శవంతమైన జాతిగా అభివృద్ధి గావించటానికి మనవిద్యలు బయటకు పోయినప్పటికి

కూడను దానిని ఆచరించి యితరులకు అందించి తాను ఆనందించాలి.

ప్రేమ స్వరూపులైన విద్యార్థులారా! ఇక్కడ వున్నంత కాలము పిల్లలంతా
చాలా మంచి వారే. పిల్లలంటె నాకు ప్రాణము. నా ప్రాపర్టీ అంతా కూడను మీరే. మీ నిమిత్తమై, మి
మ్మల్ని ఉత్తమ మార్గములో తెప్పించే నిమిత్తమై, మిమ్మల్లను పవిత్రము గావించే నిమిత్తమై
నా దేహము, నా ప్రాణము, నా రక్తము మీకిచ్చి అన్ని విధములైన మార్గముల ప్రయత్నించాను.
ఏ స్వార్థము నాకు లేదు. ఏ స్వప్రయోజనము నేను ఆశించలేదు. పిల్లలను సరియైన మార్గ
ములో పెట్టి రేపు ఆదర్శవంతమైన భారతీయులుగా తయారు చెయ్యాలి. కాని ఆ ప్రేమ తత్వా
న్ని మీరు గుర్తించుకోలేక పోతున్నారు. ఒక తల్లిప్రేమనే అనుభవించని మీరు వేయి తల్లు
ల ప్రేమ ఏ విధముగా అనుభవించగలరు. ఇది సాధ్యము కాదు. మీ నిమిత్తమై నేను ఎన్నివిధ
ములైన ప్రయత్నములు చేస్తున్నానో అది స్వామికి తప్ప అన్యులకు యే మాత్రము తెలియదు.
కానీ ఏ అణు మాత్రమైనా మీరు గుర్తించి దానిని కొంత వరకునైనా ఆచరణలో పెట్టి బయటి
ప్రపంచము లోపల ఆదర్శవంతమైన జీవులుగా మీరు వుండాలని నేను ఆశిస్తున్నాను.

విద్యార్థులారా! మీరు చదివే చదువుకు, మీరు ప్రపంచములో మీరు
ప్రవేశించి చేసే పనులకు యేమీ సంబంధమే వుండదు. ఈ నాడు MBA ఎన్నో విషయముల
ను గుర్తించుకోటానికి ప్రయత్నించారు. కేవలము అమెరికాది కాకుండా, రష్యాది కాకుండా, జపాన్
ది కాకుండా మన దేశము యొక్క సంస్కృతిని గురించి మీరు యెంతో గుర్తించుకోటానికి
ప్రయత్నించారు. భారత దేశములో వున్న మహనీయుల తత్వాన్ని మీరు చదువుతూ వచ్చారు.
ఒకరికి ఒకరికి ఏ విధమైన communication ఆ యొక్క తత్వము లోపల మీరు చక్కగా
గుర్తించటానికి మీరు ప్రయత్నించారు. ఎన్ని చదివినప్పటికి ఏ ఫ్యాక్టరీలోనో, ఏ యిండస్ట్రీలో
నో మీరు పోయి వుద్యోగములో ప్రవేశించినారంటే యివి యే మాత్రము ప్రాక్టికల్ లో పెట్టటాని
కి లేదు. నీవు చదినవి అక్కడ ప్రవేశపెట్టటానికి పూనుకుంటివా యీ పిచ్చి పిచ్చివన్ని మాకు
అక్కర లేదు. పని చేయి అంటాడు మేనేజరు. మేనేజరు వరకు పోనక్కర లేదు. అక్కడ
workman వుంటాడు. ఆ మిషన్ దగ్గర workman దగ్గరకు పోయి ఏమి చేస్తున్నావు
ఎట్లా చేస్తున్నావు అంటే పో పోండి సార్ మీకేమి తెలుసు. యిరవై యేండ్లు నాకు experience
వుంది. నాకంటె మీరు పుస్తకములో చదివిన వారు మీకేమి తెలుసు నంటాడు. కనుక కేవల
ము ఒక worker దగ్గర కూడను ఛీ అనిపించుకొనే పరిస్థితి వస్తుంది. ఐతే అక్కడ మన
ము నేర్చవలసినది ఏమిటి? శాంతముగా ఓపిక పట్టి ఆ వర్కర్సు దగ్గర కూడను ఆ మిషన్
యొక్క తత్వాన్ని మనము అర్థము చేసుకోటానికి ప్రయత్నించాలి. Life is awareness.
అన్ని తెలుసుకోవాలి. నేను MBA pass చేశానని చెప్పి air condition roomలో
కూర్చుని కాగితాలు తెప్పించుకొని పని చేస్తుంటే ఆ కాగితాలు నీవు బొగ్గేసి కాల్చి పోతా
రు వాళ్లు. ఫ్యాక్టరీలో ప్రవేశించి ఎక్కడెక్కడ ఏమి చేస్తున్నారు. చిన్న చిన్న బోల్టు
నట్సు, స్క్రూలు యే విధముగా బిగిస్తున్నారు అవన్నీ చక్కగా మనము ప్రాక్టికల్ లో అను

భవించాలి.

విద్యార్థులారా! awareness అంటే యేమిటని మీరు అర్థము చేసుకోండి. awareness అంటే ఒక విషయమునో లేక ఒక వ్యక్తినో లేక ఒక పదార్థమునో పరిపూర్ణముగా గుర్తించుకోటమే awareness. ఏదో అలా యిలా చూచేది నాకు అంతా తెలిసింది అంటే యిది awareness కాదు. ఇది చూడండి యిది పెద్ద hand kerchief. చిన్నంత లోపల పెట్టుకొని యిది యేమిటంటే యేమిటి మీరు చెప్పగలరు. కాగితము ముక్క లేక బట్టముక్క అంటావు. కాని అంతటిని చూచేటప్పటికి hand kerchief అని correct answer వస్తుంది. అదే పరిపూర్ణముగా గుర్తించుకున్నవారికి పరిపూర్ణముగా స్వరూపాన్ని బోధిస్తాడు. అలా యిలా తెలుసుకున్న వాడు యిలా అలా జారిపోతుంది. కనుక మన విషయము లోపల మంచి చెడ్డ అన్నింటిని విచారణ చెయ్యాలి. అప్పుడే MBA పిల్లలు యిక్కడ MBA చదివినందుకు ఆదర్శమునందించిన వారౌతారు. విద్యార్థులారా మీరు ఈ సంవత్సరము పూర్తి చేసుకొని విశాల ప్రపంచములో ప్రవేశిస్తున్నారు. మొట్టమొదట మీరు గుర్తించవలసినది communication అభివృద్ధి పరచుకోవాలి. communication అంటే మార్కెట్ లో communication లేక share holders తో communication యింకే విధమైన communication కాదిది. communication అంటే understanding is communication అని గుర్తించుకోవాలి. అందరు ఎలాంటి వారు workers ఏ విధముగా చేస్తున్నారు. Raw material ఎక్కడ వుంది. కరెంటు ఎక్కడ వుంటున్నాది. ఇవన్నీ చక్కగా గుర్తించుకొని అన్నింటి యందు సమత్వాన్ని చూచినప్పుడు communication అర్థమవుతుంది. ఒక ఫ్యాక్టరీ లోపల మంచి పని చేసే సమయము లోపల కరెంటు stop అయిపోయింది. ఇంక communication ఫోనులో మాట్లాడుతున్నావు. కరెంటు వచ్చిందా. కాదు దీనికి తగిన పద్ధతులు కొన్ని ముందుగానే ఆధారము చేసుకొని వుండాలి. ఆయన చెప్పేస్తాడు నాకు తెలియదు workman ఎక్కడ యేమి చేశాడో యేమిటో అని line man పైన వేస్తాడు. లైన్ మేన్ చెప్పేస్తాడు మెయిన్ ఫేజ్ లోపల పోయింది. ఈ communication అన్నీ చుట్టి వచ్చేటప్పటికి రెండు దినములైపోతుంది. కనుక మన work shop లో పోయిందా లేక అందరికి పోయిందా? మన యొక్క దీని లోపల కొంచెము లాస్ వస్తుంది కొంచెము profit వస్తుంటాది. ఈ లాస్ కు కారణం యేమిటి? ఈ profit కి కారణం యేమిటి? Profit కోసం చూశామంటే దాంట్లో quality తగ్గించామా లేక competetion లో యేమైనా ఎక్కువ వచ్చిందా యివన్నీ యోచన చేసుకోవాలి. ఈనాడు ఎలా వుందంటే Imitation and competetion. ఈ రెండింటిలో చాలా దిగజారిపోతున్నాది. మన క్వాలిటీని యేమాత్రము తగ్గించకూడదు. ఏదైనా మనము తగ్గించవచ్చుగాని క్వాలిటీని మనము తగ్గించకూడదు. క్వాంటిటీ కాదు క్వాలిటీ కావాలి. డబ్బు కోసమని ఎవరో competetion వచ్చేసరికి మనము quality తగ్గించివేస్తే బాగుండదు.

112028912.

విద్యార్థులారా! MBA పిల్లలు ప్రత్యేకముగా మీరందరు బయటకు వెళ్లిన తరువాత సాధ్యమైనంత వరకు కూడను ఒక దివ్య భావమును లోపలపెట్టుకొని మీమీ పనులు మీరు చక్కగా సాగిస్తారని నేను ఆశిస్తున్నాను. పిల్లలు మంచివారే. కానీ వాతావరణాము లోపల కొంతవరకు దానిని తప్పుకొని నెట్టుకోవలసి వస్తుంది. మీకందరికి తెలుసును కట్టె ప్రసాద్ అన్న పిల్లవాడు యీనాడు వచ్చాడు. అతనికి స్వామి దయ లోపుల బిర్లా కంపెనీలో వుద్యోగము యిచ్చారు. స్వామి యొక్క ఆజ్ఞను, స్వామి యొక్క ఆదర్శమును, స్వామి యొక్క discipline చూచి నడుచుకుంటున్నాడు. రెండు నెలల లోపలనే మేనేజరు, వర్కర్సు దానిలో వుండిన మెంబర్సును చాలా good boy అని అతనిని పొగిడితే అదే నాకు ఆనందము వేసింది. అదే మీరు నాకు యివ్వవలసిన కృతజ్ఞత. ఇతరుల దగ్గర మంచి పేరు తెచ్చుకుంటే అదే నాకు చాలు. ఆఫీసరు letter వ్రాసాడు. ఫలాని Institute నుండి వచ్చిన పిల్లవాడు best best అని ఐదారు తూర్లు best అని వ్రాసాడు. అలాంటి మంచి పిల్లలను మీము ఎంతమందైననూ మేము చేర్చుకుంటామని స్వామికి ప్రార్థన చేస్తున్నారు. ఇక్కడ మన కర్ణాటకలో కూడను టుంకూరు రోడ్డులో బిర్లా factory కు ముగ్గురిని పంపించమన్నారు. వాళ్లకు పంపించేశాను. పంపటం నావంతు. కానీ ఆ గౌరవమును నిల్పుకోటం మీ వంతు. నా స్థాయి నుండి నేను ఎంత జాగ్రత్తగా చేస్తున్నానో మీ స్థాయి నుండి మీరు అంత జాగ్రత్తగా చేయాలి. ఇక్కడ negative, positive రెండు కూడను సరియైన condition లో వుండాలి. ఒక టిన్ను నుండి మరొక టిన్నుకు ఆయిలు పొయ్యాలనుకుంటే ఎంత steady గా వుంటుండాలి. క్రింద పోయించుకునే టిన్ను కదలినా ఆయిల్ క్రిందపడి పోతుంది. పైనపోసే టిన్ను కదలినా ఆయిలు క్రింద పడిపోతుంది. అదే ఏకధార. స్వామియొక్క ఆశయాలు ధారగా మీరు ఆచరించాలంటే తప్పక మీరు ఉన్నత ఆదర్శమును అందించగలరు. ఫారెన్ కంపెనీలోపల కూడను యిద్దరిని పంపమని చెప్పారు. ఆఫారిన్ కంపెనీలో కూడను శర్మ అని అనంతపురములోని ప్రొఫెసరు కుమారుడు అతనిని చేర్చినాము. వచ్చేనెల లోపల అతనిని అమెరికాకు తీసుకు పోతున్నారు. అలాంటి మంచి గుణములు వున్నవాళ్లు వస్తే ఎవరికైనా ఆనందమే కదా! నేను గట్టిగా చెప్పాను. అయ్యా! నీవు అమెరికాకు పోవటము గొప్పతనము కాదు. కాని అక్కడకు వెళ్లి యీ ప్రశాంతి నిలయ వాతావరణమును అమెరికా వాతావరణములో చేర్చుకోమంటున్నాను.

అమెరికా మార్గమ్ము నరయ చూచును గాని
కాశికా మార్గమ్ము కానరాడు
ఆల్జీబ్రా యంత అరసి చూచును గాని
ఇంటి వైశాల్యంబు నెరుగ బోడు
అనుదినంబును డ్రిల్లననుసరించును గాని
పద్మాసనము వేయ బాధపడును

112028914

యములో ఏ విధముగా మనీ ప్రపంచము వుంటున్నాదో, అన్ని దేశములవారు యిల్లా వుంటున్నారో ఆరీతిగా నీవు ఏ దేశములో వుంటున్నాగాని నీలో స్వామి వున్నాడు. స్వామి నీలో వున్నాడు ఈ పవిత్రమైన భావములు హృదయములో ప్రతిష్ట చేసుకొని తల్లితండ్రుల దగ్గర చేరి వారు ఆశపడితే పెండ్లి చేసుకొని చక్కగా కుటుంబము పోషించుకొని, బయటి ప్రపంచముతో సరైన రీతిలో నడతను అభివృద్ధిపరచుకొని, బ్రహ్మచర్యములో వుండిన పవిత్రమైన పేరునే గృహస్థమందు, గృహస్థమునందున్న పేరునే ఆధ్యాత్మికమునందు అభివృద్ధిపరచుకుంటారని ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నాప్రసంగాన్ని విరమిస్తున్నాను.